బాబుకు ఓటుతో బుద్ధి చెబుతాం

- బ్యాంకుల వద్ద కొనసాగుతున్న పింఛన్‌దారుల కష్టాలు
- ఎండలకు నానా అవస్థలు పడుతున్న వైనం
- చంద్రబాబు తీరు వల్లే కష్టాలని లబ్ధిదారుల ఆగ్రహం


అమరాపురం: కెనరా బ్యాంకులో పింఛన్ డబ్బు కోసం వేచి ఉన్న లబ్ధిదారులు


గుడిబండ: పింఛన్‌దారులతో కిక్కిరిసిన కెనరా బ్యాంక్

సాక్షిబృందం: పింఛన్ డబ్బుల కోసం వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పడరాని పాట్లు పడుతున్నారు. శుక్రవారం ఉదయమే హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లోని ఆయా ప్రాంతాల్లో బ్యాంకుల ముందు పింఛన్‌దారులు బారులు తీరారు. ఇన్నాళ్లూ వలంటీర్లు తెల్లవారుజామునే తలుపుతట్టి మరీ పింఛన్ చేతికి అందించేవారని, చంద్రబాబు అండ్ కో నిర్వాకం వల్ల తమకు ఈ దుస్థితి వచ్చిందని వారు మండిపడుతున్నారు. నిస్వార్థంగా పనిచేస్తున్న వలంటీర్లపై వారికెందుకు అంతకోపమని ప్రశ్నించారు. పింఛన్‌దారులు బ్యాంక్ సిబ్బంది ఇచ్చే విత్‌డ్రాయిల్ ఫారాలు పూరించడానికి, ఈ–కేవైసీ కోసం నానా ఇబ్బందులు పడ్డారు.


చిలమత్తూరు: కెనరా బ్యాంక్ వద్ద పడిగాపులు కాస్తున్న పింఛన్‌దారులు


మడకశిర : స్టేట్ బ్యాంకు ముందు 9 గంటల నుంచే వేచివున్న పింఛన్‌దారులు


లేపాక్షి: పింఛన్ కోసం గ్రామీణ బ్యాంకు వద్ద వేచివున్న వృద్ధులు


అగళి మండలం మధూడిలో వృద్ధురాలిని ద్విచక్ర వాహనంపై బ్యాంకు దగ్గరకు తీసుకెళ్తున్న దృశ్యం

బాబుకు మా ఉసురు తప్పదు


ముఖ్యమంత్రిగా జగన్ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఏనాడూ ఇంటి గడప బయటికి పోకుండా 1వ తేదీ ఉదయమే ఇంటి వద్దే పింఛన్ నగదును వలంటీర్ ద్వారా తీసుకున్నాను. టీడీపీ వాళ్ల కుట్ర వలంటీర్లను పనిచేయనీలేదంట. పింఛన్ రాక మా అవస్థలు అన్నీ ఇన్నీ కావు. చంద్రబాబుకు పింఛన్‌దారుల ఉసురు తప్పక తగులుతుంది. – పార్వతమ్మ, ఆర్‌అనంతపురం, మడకశిర మండలం

ఓటుతో బుద్ధి చెబుతాం


వలంటీర్లు ఇంటి వద్దకే పింఛన్ తెచ్చి ఇచ్చేవాళ్లు. చంద్రబాబు చేసిన పనికి వలంటీర్లు ఇప్పుడు ఇంటి వద్దకు వచ్చి పింఛన్ ఇవ్వడం లేదు. పింఛన్ డబ్బుల కోసం రెండు రోజులుగా 10 కి.మీ దూరంలో ఉన్న బ్యాంకు చుట్టూ ప్రదక్షిణ చేసినా డబ్బు రాలేదు. ఆఖరికి నెట్ సెంటర్లో కమీషన్ ఇచ్చి పింఛన్ డబ్బులు తీసుకున్నా. వృద్ధులను ఇబ్బందుల్లోకి నెట్టిన చంద్రబాబుకు ఓటుతో బుద్ధి చెబుతాం. – మైలరప్ప ఆలూడి, అగళి మండలం

నా పింఛన్ డబ్బు డ్రా చేశారంట...


పింఛన్ డబ్బులు బ్యాంకులో వేశారంట బ్యాంకు వచ్చాను. డబ్బుల కోసం బ్యాంకులో సంప్రదిస్తే అప్పుడే డ్రా చేశారని చెబుతున్నారు. నాకు పింఛన్ మాత్రం ఇవ్వలేదు. ఆ డబ్బులు ఎవరు డ్రా చేశారో అర్థం కావడం లేదు. టీడీపీ వాళ్ల నిర్వాకం వల్లే ఇలాంటి పరిస్థితి ఏర్పడింది. ఉదయం నుంచి బ్యాంకు వద్ద వేచి ఉన్నా. ఇలాంటి పరిస్థితి లేకుండా మళ్లీ జగన్ సీఎం కావాలి. – రంగమ్మ, దేవగానపల్లి, అమరాపురం(మం)

చంద్రబాబు వల్లే దుస్థితి


కర్ర లేనిదే నేను నడవలేదు. ప్రతి నెల వలంటీర్ ఇంటి వద్దకు వచ్చి పింఛన్ ఇచ్చేవాడు. బ్యాంకులో ఇస్తారంటే అవస్థలు పడి బ్యాంకుకు వస్తే బ్యాంకు వద్ద నరకం అనుభవించాను. పింఛన్ పడిందా? లేదా? అని కనుక్కోడానికే సాయంత్రం వరకూ పట్టింది. చంద్రబాబు వలంటీర్లకు అడ్డుచెప్పడం వల్లే మాకు ఈ దుస్థితి ఏర్పడింది. –నారాయణప్ప, రాజీవ్‌కాలనీ, లేపాక్షి (మం)

క్లుప్తంగా

సజావుగా సర్వసభ్య సమావేశం


మాట్లాడుతున్న ఎంపీడీఓ వాసుదేవగుప్తా

లేపాక్షి: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం ఎంపీపీ జి.వెంకటలక్ష్మమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సజావుగా జరిగింది. ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో ఎలాంటి రాజకీయ ప్రస్తావన లేకుండా ప్రశాంతంగా జరిగింది. అయితే వేసవి కాలం కావడంతో ఎక్కడైనా నీటి సమస్య, పైపులైన్ లీకేజీ, నీటి కొరత ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే సంబంధిత అధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తామని ఎంపీడీఓ వాసుదేవగుప్తా తెలిపారు. దీనిపై స్పందించిన పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఆయా గ్రామాల్లో నెలకొన్న నీటి సమస్యను అధికారులకు తెలియజేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీలు అంజినరెడ్డి, లీలావతి, ప్రజాప్రతినిధులు, మండలాధికారులు పాల్గొన్నారు.

5, 7వ తేదీల్లో హోం ఓటింగ్

హిందూపురం టౌన్: సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 5, 7వ తేదీల్లో హోం ఓటింగ్‌కు ఎన్నికల కమీషన్ అవకాశం కల్పించిందని మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. హిందూపురం నియోజకవర్గ వ్యాప్తంగా 73 మంది 85 ఏళ్ల పైబడిన వారు, దివ్యాంగులు హోం ఓటింగ్‌కు అర్హత పొందారన్నారు. ఇందు కోసం ఇప్పటికే ప్రత్యేకంగా అధికారులను కేటాయించామని చెప్పారు. 5న హోం ఓటింగ్ నమోదు చేస్తామని, అనివార్యకారణాలతో ఓటు వేయని వారికి 7వ తేది మరో అవకాశం ఉంటుందని చెప్పారు.

టీడీపీ అభ్యర్థిని చిత్తుగా ఓడించండి


వైబీ హళ్లి ప్రచార సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి

మడకశిరరూరల్: మడకశిర ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మను గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ మంత్రి నర్సేగౌడ్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ అనంతరాజు, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షుడు కాంతరాజు ఓటర్లను కోరారు. వైబీ హళ్లి సభలో వారు మాట్లాడారు. శింగనమల నుంచి వలస వచ్చిన టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజుపై 54 కేసులు ఉన్నాయని, కోర్టుల చుట్టూ తిరగడానికే ఆయనకు సమయం సరిపోతుందని, అలాంటి వ్యక్తి ప్రజలకు ఏవిధంగా అందుబాటులో ఉంటారో అర్థం చేసుకోవాలన్నారు. ఓటు ద్వారా బుద్ధి చెప్పాలన్నారు. సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమన్నారు.

వలంటీర్ల రాజీనామా


రాజీనామా లేఖలను చూపుతున్న వలంటీర్లు

అమరాపురం: మండల పరిధిలోని కె.శివరం గ్రామ పంచాయతీ పరిధిలోని వివిధ గ్రామానికి చెందిన 14 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. సర్పంచ్ మంజుల, వైస్.ఎంపీపీ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో శుక్రవారం సచివాలయం కార్యదర్శి నాగమణికి రాజీనామా లేఖలను అందజేశారు.

ఘనంగా గంగమ్మదేవి జాతర ఉత్సవాలు


గంగమ్మదేవికి దీపార్చన చేస్తున్న అర్చకుడు

పావగడ: స్థానిక నల్లరాళ్ల గంగమ్మదేవి జాతరోత్సవాల్లో భాగంగా శుక్రవారం అగ్ని గుండం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అగ్ని గుండంలోకి భక్తులు ఎండు కొబ్బెర, నల్ల నువ్వులు వేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అర్చకుడు నాగేశ్ స్వామి అమ్మవారికి దీపార్చన చేశారు.

రేపు ఎన్నికల ప్రచారం

రొళ్ల: మండల పరిధిలోని మల్లినమడుగు, రొళ్ల, దొడ్డేరి పంచాయతీ కేంద్రాల్లోని వివిధ గ్రామాల్లో ఆదివారం ఉయదం 9.30 గంటల నుంచి వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తాలూకా అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, పార్టీ మండల కన్వీనర్ నరసింహారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మ ప్రచారంలో పాల్గొంటారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు


అలంకరణలో కొల్హాపురి మహాలక్ష్మీదేవి

రొళ్ల: మండల పరిధిలోని కొల్హాపురి మహాలక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారి మూల విగ్రహంతో పాటు ఉత్సవ విగ్రహానికి అభిషేకం, అంకురార్పణ, కుంకుమార్చన, తులసీ పూజ చేశారు. విశేష పూజ రోజు కావడంతో చుట్టుపక్కల గ్రామాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. మహిళలు సమీపాన పాల బావి వద్దకు చేరుకుని గంగ పూజ చేసి మొక్కులు తీర్చుకున్నారు. దాతల సహకారంతో భక్తులకు ప్రధాన అర్చకుడు వసంతచారి అన్నదానం చేశారు. కార్యక్రమంలో రాజవంశీకుడు రంగప్పరాజు (దొర), కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

అగళి: మండల పరిధిలోని రామనేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త బాలకృష్ణ (38) దాదాపు నెల క్రితం బైక్ ర్యాలీలో అదుపు తప్పడంతో తీవ్రంగా గాయపడ్డాడు. అప్పటి నుంచి బెంగళూరులోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట ఎంపీపీ భర్త కామరాజు, సర్పంచ్ కృష్ణ తదితరులున్నారు.

సీఎం సభను విజయవంతం చేయండి

గుడిబండ: హిందూపురంలోని అంబేడ్కర్ సర్కిల్‌లో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభను విజవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, మండల కన్వీనర్ డీఎల్ యంజారేగౌడ్ పిలుపునిచ్చారు. పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలన్నారు.

మడకశిర ప్రాంతాన్ని కోనసీమగా తీర్చిదిద్దుతా


5వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ఈరలక్కప్ప


వైబీ హళ్లిలో ప్రచారానికి తరలివచ్చిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ప్రజలు

- దోచుకోవడానికే వచ్చిన టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజును ఓడించండి
- చంద్రబాబుకు మరోసారి సీఎం అయ్యే అర్హత లేదు
- ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప

మడకశిర/మడకశిర రూరల్: వైఎస్సార్‌సీపీకి మరోసారి పట్టంకడితే మడకశిర ప్రాంతాన్ని కోనసీమగా తీర్చిదిద్దుతామని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప అన్నారు. శుక్రవారం మడకశిర పట్టణంలోని 5వ వార్డు చీపులేటితో పాటు వైబీహళ్లి, హరేసముద్రం, బుళ్లసముద్రం పంచాయతీల్లోని గ్రామాల్లో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలసి జోరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు అన్ని ప్రాంతాల్లోనూ ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేసిన సంక్షేమాభివృద్ధిని ఆయన వివరించారు. ఎన్నికల్లో చంద్రబాబు అండ్‌కోను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. మళ్లీ వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయితేనే పేదలకు న్యాయం జరుగుతుందని స్పష్టం చేశారు. రాజకీయంగా పేదలను కూడా ముఖ్యమంత్రి జగన్ ప్రోత్సహిస్తున్నారని, ఇందులో భాగంగానే మడకశిర టికెట్‌ను ఉపాధి కూలీ అయిన తనకు ఇచ్చారన్నారు. ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా పేదల సంక్షేమానికి పెద్దపీట వేశారని చెప్పారు.

చంద్రబాబు మాటలు నమ్మొద్దు

40 ఏళ్ల రాజకీయ అనుభవం, 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రి అని చెప్పుకునే దగాకోరు టీడీపీ అధినేత చంద్రబాబు అని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప మండిపడ్డారు. ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీని అడ్డుకున్న చంద్రబాబుకు మరోసారి ముఖ్యమంత్రి అయ్యే అర్హత లేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు రద్దు కావడం ఖాయమన్నారు. చంద్రబాబు ఎన్నికల్లో గెలవడానికి మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టడానికి కుటిల ప్రయత్నాలు చేస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు.

రైతులకు ఎంతో మేలు

2019 నుంచి సీఎం వైఎస్ జగన్ ప్రత్యేక చొరవతో మడకశిర మండలంలోని చెరువులను కృష్ణాజలాలతో నింపి రైతులకు మేలు చేశారని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప తెలిపారు. ఆయన మళ్లీ ముఖ్యమంత్రి అయిన తర్వాత మడకశిర నియోజకవర్గంలోని చెరువులను కృష్ణాజలాలతో నింపి కోనసీమగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

దోచుకోవడానికే వచ్చారు...

టీడీపీ అభ్యర్థి ఎంఎస్ రాజు మడకశిర ప్రాంతానికి సేవ చేయడానికి కాదు .. దోచుకోవడానికే వచ్చారని ఎమ్మెల్యే అభ్యర్థి ఈరలక్కప్ప విమర్శించారు. ఈ విషయాన్ని ప్రతి ఓటరూ గమనించి ఓటుతో వారికి బుద్ధిచెప్పాలన్నారు. తనతో పాటు ఎంపీ అభ్యర్థి శాంతమ్మకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమాల్లో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడ్, మాజీ ఎమ్మెల్యే వైటీ ప్రభాకర్‌రెడ్డి, అసెంబ్లీ ఎన్నికల ఇన్‌చార్జ్ అనంతరాజు, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్‌పర్సన్ నళిని, రాష్ట్ర కార్యదర్శి వైసీ గోవర్ధన్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు వైఎస్ రవి శేఖర్‌రెడ్డి, రంగేగౌడ్, వాగేష్, ఏడీసీసీ బ్యాంకు జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు ఆనందరంగారెడ్డి, నాట్య మండలి అకాడమీ డైరెక్టర్ శాలిని, రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు కాంతరాజు, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు సురేష్‌రెడ్డి, రాష్ట్ర బీసీ, ఎస్సీ సెల్ సభ్యులు శ్రీరాములు, హనుమంతరాయప్ప, జిల్లా ప్రధాన కార్యదర్శి జీబీ శివకుమార్, జిల్లా పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షులు హనుమంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ చైర్‌పర్సన్ వెంకటలక్ష్మమ్మ, రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి, జేసీఎస్ కన్వీనర్లు విక్రమ్, నాగేంద్రయాదవ్, తిమ్మప్ప, పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప, అగళి మండల కన్వీనర్ స్టూడియో శ్రీనివాసులు, మాజీ మండల కన్వీనర్ తిమ్మప్ప, ఎంపీపీ కవిత, వైస్ ఎంపీపీ శ్రీరామరెడ్డి, సర్పంచులు కరియన్న, రంగమ్మ, గీత, ఎంపీటీసీ రంగనాథప్ప తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్న టీడీపీ నాయకులు


గుడిబండ: టీడీపీ నుంచి పార్టీలో చేరిన వారితో వైఎస్సార్‌సీపీ నాయకులు

రొళ్ల: మండల పరిధిలోని హెచ్‌ఎం పల్లి గ్రామంలో మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు, మాజీ మండల కన్వీనర్ డాక్టర్ శివప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. టీడీపీ మాజీ వార్డు మెంబర్ కరేగౌడు, మాజీ డీలర్ భోజేగౌడు, నాయకులు ముద్దప్ప, హనుమంతరాజు (బట్ట), మల్లప్ప, శ్రీనివాస్, నర్సేగౌడు, కురితిమ్మప్ప గారి రంగనాథ్ తదితరులు అనుచరులతో పెద్ద ఎత్తున పార్టీలో చేరారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రంగేగౌడు, వైస్ ఎంపీపీ నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, నాయకులు లోక్‌నాథ్, అగ్రహారం మారన్న, రామక్రిష్ణారెడ్డి, డీలర్ దాసప్ప, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ శ్రేణులతో సమావేశం

రొళ్ల: ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలని మాజీ మంత్రి హెచ్‌బీ నర్సేగౌడు వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు. శుక్రవారం హెచ్‌ఎం పల్లి గ్రామంలో వివిధ గ్రామాల పార్టీ శ్రేణులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

గుడిబండ: మండల పరిధిలోని పూజార్లపల్లికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు ఈరన్న శుక్రవారం వైఎస్సార్‌సీపీలో చేరారు. సర్పంచ్ కవిత భర్త ఓబన్న, సర్పంచ్ కరుణాకర్ వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. మండల జేసీఎస్ కన్వీనర్ శివకుమార్ నాయకులు రాజు, నాగేంద్ర, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పశుగ్రాసం వితరణ

పావగడ: తాలూకాలోని కుగ్రామమైన రాంపేట గ్రామంలోని సుమారు 400 పశువులకు స్థానిక రామకృష్ణాశ్రమాధిపతి స్వామి జపానంద ట్రాక్టర్ పశుగ్రాసాన్ని శుక్రవారం ఉచితంగా అందించారు. మేత, తాగు నీరు దొరకక బక్క చిక్కిపోతున్న మూగ జీవాల కడుపు నింపిన స్వామిజీకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు. పశుగ్రాసాన్ని అడిగిన వెంటనే పంపించారని కొనియాడారు.





జోరుగా ఎన్నికల ప్రచారం


హిందూపురంలోని టీచర్స్‌కాలనీలో ఇంటింటి ప్రచారం చేస్తున్న దీపిక అత్తమామ


ఆలూడిలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


గుడిబండ: ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు


అమరాపురం: దేవగానపల్లిలో ప్రచారం చేస్తున్న డైరెక్టర్ వీరక్యాతరాయ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు

అమరాపురం: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేవగానపల్లి, నగోనపల్లి గ్రామాల్లో రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ వీరక్యాతరాయ, వైస్ ఎంపీపీ లలితమ్మ, సర్పంచ్ గిరిజమ్మ, ఎంపీటీసీ నారాయణప్ప ప్రచారంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి ఈరలక్కప్ప, శాంతమ్మలను గెలిపించాలని కోరారు.

హిందూపురం: పట్టణంలోని టీచర్స్‌కాలనీలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దీపిక అత్తమామ గోవిందరెడ్డి, రత్నమ్మతో పాటు వైఎస్సార్‌సీపీ నాయకులు , కార్యకర్తలు ప్రచారం చేశారు. శుక్రవారం ఇంటింటికీ వెళ్లి రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో శబరీష్ రెడ్డి, ప్రణయ్‌రెడ్డి, కురుబ సుబ్బు, శ్రీనాథ్, కొత్తింటి వెంకటేష్‌రెడ్డి, నాసిర్ ఇస్లాం, రంగారెడ్డి, మారుతీ, రామయ్య, సలీం మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

గుడిబండ: మండల పరిధిలోని మైనగానపల్లి, మేకలగట్ట, ముత్తుకూరు, పూజార్లపల్లి, సింగేపల్లి, తాళికెర గ్రామాల్లో శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకే రెండు ఓట్లు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఈరలక్కప్ప, శాంతమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

అగళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన మంచిని చూసి ఓటేయాలని కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ నేత్రావతి, సర్పంచులు బసవరాజు, సుజాత , ఎంపీపీ భర్త కామరాజు, ఎంపీటీసీ భర్త బసవరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని కరిదాసనపల్లి, ఆలూడి గ్రామాల్లో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. సచివాలయ కన్వీనర్లు మంజునాథ్, హనుమంతరాయప్ప, మంజునాథ్, నాయకులు హేమంతరాజు, గుజ్జరప్ప, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.